క్లుప్తంగా

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోండి

- ఫ్లాగ్ మార్చ్‌లో డీఎస్పీ బి.శ్రీనివాసులు



ఎన్.హనుమాపురంలో ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న కేంద్ర బలగాలు

కణేకల్లు: ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని డీఎస్పీ బి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం డీఎస్పీ నేతృత్వంలో కణేకల్లు, ఎన్.హనుమాపురం, కళేకుర్తి, పెనకలపాడు గ్రామాల్లో కేంద్రబలగాలు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ అనంతరం డీఎస్పీ ఆయా గ్రామాల్లో ప్రజలతో సమావేశాన్ని నిర్వహించారు. రూరల్ సీఐ ప్రసాద్‌బాబు, ఎస్‌ఐలు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, బీఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుమిత్‌కుమార్‌శర్మ, సబ్ ఇన్‌స్పెక్టర్లు మనోజ్‌కుమార్, రాజన్‌త్యాగి, కుల్దీప్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

బోయలపల్లిలో ప్రచారం



ప్రచారం చేస్తున్న నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: బోయలపల్లి గ్రామంలో ఎంపీపీ మారుతమ్మ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం చేశారు. మండల జేసీఎస్ కన్వీనర్ ఆంజనేయులు, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, చాపిరి సర్పంచ్ హనుమంతప్ప, ఎంపీటీసీ సతీష్, నాయకులు హనుమంతురాయుడు, సతీష్, మల్లన్న, జయపాల్ రెడ్డి, నారాయణరెడ్డి, కామక్కపల్లి మల్లి, మధు, సురేష్, బొట్టువాని పల్లి శ్రీనివాసులు, హులికల్లు మల్లి పాల్గొన్నారు.

నేటి నుంచి ఎన్నికల ప్రచారం

రాయదుర్గం రూరల్: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి శుక్రవారం నుంచి ఎన్నికల ప్రచారం చేయనున్నట్లు మండల కన్వీనర్ హొన్నే మల్లికార్జున తెలిపారు. ఉదయం 7 గంటలకు నాగిరెడ్డిపల్లి, 8 గంటలకు కదరంపల్లి, 9 గంటలకు ఆవులదట్ల గ్రామాల్లో ప్రచార రథం ద్వారా రోడ్ షో ఉంటుందన్నారు.

ఉంతకల్లులో ఎన్నికల ప్రచారం



ప్రచారం చేస్తున్న మెట్టు యశోదమ్మ

బొమ్మనహాళ్: ఉంతకల్లు గ్రామంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ గురువారం ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మెట్టుగోవిందరెడ్డి, శంకరనారాయణను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవరెడ్డి, పెద్దిరెడ్డి, రామాంజినేయులు, ఎంసీహెచ్ రాజ్‌కుమార్, హనుమంతరెడ్డి, ఎర్రిస్వామి, ముక్కన్న, లోకేష్, సూర్యప్రతాప్, ప్రతాప్‌రెడ్డి, దానిరెడ్డి, సంజీవ్ రెడ్డి, అంజిని, తిప్పేస్వామి, హనుమప్ప, నాగేష్, పంపా, హనుమంతరెడ్డి, మహాదేవ్, నరేష్, దానవేంద్రరెడ్డి పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 15,16 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నేత మాదినేని ఉమా మహేశ్వరనాయుడు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండుసార్లు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తలారి రంగయ్య, శంకరనారాయణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పట్టణ కన్వీనర్ శ్రీనివాసులు, మున్సిపాల్ వైస్ చైర్మన్ జయం ఫణీ, కౌన్సిలర్లు పరమేశ్వరప్ప, రాము, లక్ష్మన్న, పట్టణ జేసీఎస్ కన్వీనర్ అర్చన, విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు షేక్షా, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, సత్తి, దొడగట్ట నారాయణ, తలారి శ్రీకాంత్, వెలుగు నాగరాజు, మంజు, చరణ్, బిక్కి హరి, నలప్ప, రిజ్వాన, తిరుమల వెంకటేశులు, నరేష్, గోళ్ల సూరి, నరేంద్ర రెడ్డి పాల్గొన్నరు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కణేకల్లు: పెనకలపాడులో శ్యాము అనే వ్యక్తికి సీఎంఆర్ఎఫ్ రూ.22 వేల చెక్కును వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయులు, వైస్ సర్పంచు అనిల్ గురువారం పంపిణీ చేశారు. మాజీ ఎంపీటీసీ రమణారెడ్డి, నాయకులు పెన్నోబులేసు, గుండ్లపల్లి ఎర్రిస్వామి, ప్రసాద్, తిమ్మారెడ్డి, సుంకన్న, ఆనంద్‌రెడ్డి, ముత్యాలరెడ్డి పాల్గొన్నారు.

మూడు ట్రాక్టర్లు, రెండు టిప్పర్లు సీజ్

రాయదుర్గం: గుమ్మఘట్ట మండలం భూపసముద్రం వేదావతి హగరి నుంచి రాయదుర్గానికి మూడు ట్రాక్టర్లు, రాయదుర్గం మండలం వేపరాళ్ల నుంచి కర్ణాటకకు రెండు టిప్పర్లు ఇసుక రవాణా చేస్తూ బుధవారం రాత్రి పట్టుబడ్డాయని అర్బన్ సీఐ శ్రీనివాసులు తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు.

ఎంత పనిచేస్తివి బాబూ!

రాయదుర్గం/కళ్యాణదుర్గం: టీడీపీ అధినేత చంద్రబాబు స్వార్థ రాజకీయానికి పింఛన్‌దారులు బలి అయ్యారు. ఒకటో తేదీ ఉదయమే ఇంటిముంగిట ఠంఛన్‌గా పింఛన్ సొమ్ము అందుకునే లబ్ధిదారులు.. చంద్రబాబు పుణ్యమా అని అష్టకష్టాలు పడి సచివాలయాలకు వెళ్లి పింఛన్ తీసుకోవాల్సి వస్తోందని ఆవేదన చెందుతున్నారు. చాలా మంది దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, వృద్ధులు, నడవలేనివారు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఇలా అనేక రకాల పింఛన్ అందుకున్న వారు చంద్రబాబును తల్చుకొని కన్నీటిపర్యంతమవుతున్నారు. ఎండవేడిమికి తాళలేక ప్రాణాలు కోల్పోవాల్సి వస్తోంది.



కుందుర్పి మండలం జంబుగుంపల్లో ఫింఛన్ కోసం వేచిఉన్న వృద్ధులు



రాయదుర్గం: పింఛన్ కోసం బారులు దీరిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు

మళ్లీ పాత కష్టాలు వచ్చాయి



చంద్రబాబు పాలనలో గ్రామ పంచాయితీల వద్ద గంటల తరబడి వేచి ఉండి పింఛన్లు తీసుకొనేవాళ్లం. ఉదయం వెళ్లితే మధ్యాహ్నం లేదా సాయంకాలం వచ్చే వాళ్లం. జగన్ సీఎం అయ్యాక మా ఇంటి వద్దకే వచ్చి పింఛన్లు ఇచ్చేవారు. పింఛన్ల కోసం ఏలాంటి కష్టాలు పడేవాళ్లుకాదు. ఇప్పుడు మళ్లీ పాత కష్టాలు వచ్చాయి. పింఛన్ల కోసం సచివాలయల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి వచ్చింది.

– వెంకటేశులు, కణేకల్లు

నడలేక ఆటోలో వచ్చా



నేడు నడవలేను. పింఛన్ కోసం ఆటోలో వచ్చాను. జగనన్న ఇంటి వద్దకే పింఛన్ డబ్బును పంపించేవారు. జగన్ పాలనే చాలా బాగా ఉంది. పంచాయతీ కార్యాలయం వద్దకే వచ్చి పింఛన్లు తీసుకోవడంకష్టంగా ఉంది. ఈ సమస్యలన్నింటికీ చంద్రబాబే కారణం. మా గురించి నిరంతరం ఆలోచించే జగనన్నకే నా ఓటు వేస్తాం.. మళ్లీ మంచి రోజులొస్తాయని ఆశిస్తున్నా.

– యు.హసీనా, కణేకల్లు

ఇంత దుర్మార్గమా



ఐదేళ్లుగా ప్రతి నెలా ఒకటో తేదీ వచ్చిందంటే చాలు.. తెల్లవారుజాముననే వలంటీర్ ఇంటి వద్దకు వచ్చి పింఛన్ సొమ్ము అందించేవారు. మాకు ఎలాంటి ఇబ్బంది ఉండేదికాదు. చంద్రబాబు స్వార్థ రాజకీయాల కోసం వలంటీర్లతో పింఛన్ పంపిణీ విధుల నుంచి తప్పించారు. అవస్థలు పడి పింఛన్ కోసం సచివాలయం వద్దకు వచ్చాను. చంద్రబాబుకు మాలాంటి వారి ఉసురు తగులుతుంది.

– రుద్రప్ప, దివ్యాంగుడు, కంబదూరు

మృతురాలి కుటుంబానికి పరామర్శ

కణేకల్లు: పింఛన్ దిగులుతో ప్రాణాలు కోల్పోయిన దళిత హనుమక్క (49) కుటుంబాన్ని వైఎస్సార్ సీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి గురువారం రాత్రి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, అధైర్యపడొద్దు.. అండగా ఉంటామని మృతురాలి కూతుళ్లు, కొడుకుకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, నాయకులు గౌని కాంతరెడ్డి, బీటీపీ గోవిందు, బోయరవి, బోయ నాగరాజు, బషీర్, హంపీ, రవిప్రకాష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రవీ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మెట్టు

నేడు ఇంటింటికీ మన విశ్వన్న

వజ్రకరూరు: మండలంలోని వెంకటాంపల్లి పెద్ద తండా,వెంకటాంపల్లి, వెంకటాంపల్లి చిన్నతండాలో శుక్రవారం ఇంటింటికీ మన విశ్వన్న కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్ సీపీ రైతు విభాగం కార్యదర్శి వెంకటరెడ్డి, ఎంపీపీ రమావత్ దేవి, పార్టీ మం డల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి డిష్ సురేష్ తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకరనారాయణ తదితరులు హాజరవుతారన్నారు. కార్యక్ర మానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమాను లు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి చేరిన వారితో తలారి రంగయ్య

బ్రహ్మసముద్రం : కళ్యాణదుర్గం మండలం బోరంపల్లికి చెందిన గూనిపల్లి కృష్ణయ్య , గూనిపల్లి లవన్న , గూనిపల్లి వన్నూర్‌స్వామి, గూనిపల్లి శివ, గూనిపల్లి ఉమేష్ , అనిల్, భాస్కర్ , ప్రతాప్ , దాసరి తిమ్మరాజు తదితరులు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో బోరంప్లి వైఎస్ ఆర్ సీపీ నాయకులు కృష్ణ రెడ్డి, సర్పంచ్ శోభాసోమశేఖర్ రెడ్డి, గోళ్లసూరి , గృహసారథులు రామ్మోహన్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, సంఘమేష్‌రెడ్డి, హరి, వన్నూరప్ప ,కురబ అంజి, డాక్టర్ వన్నూర్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి మళ్లీ పట్టం కట్టండి

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం/రాయదుర్గం టౌన్: కుల, మత, పార్టీల కతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మళ్లీ పట్టం కట్టాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి కోరారు. గురువారం పట్టణంలోని 10వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వార్డు ఇన్‌చార్జ్ ఏటూరి మహేష్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వలిబాషా, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, నాయకులు వరికూటి అంపారెడ్డి, మంజుల, కౌన్సిలర్లు శ్రీలక్ష్మీ, పొరాళ్ల గోవిందరాజులు, బండి అజయ్, శ్రీనివాసరెడ్డి, పైతోట సంజీవప్ప, ప్రతాప్, మాజీ కౌన్సిలర్ వసంతరాజులు, వార్డు ఇన్‌చార్జ్‌లు భీమనపల్లి దివాకర్, గోల్డ్ ఇస్మాయిల్, వైజాగ్ రవి, వంశీ, పలువురి రాము, పైతోట రఘు, బాబు, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.



ఆరో వార్డులో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

పేదల ఉసురులో టీడీపీ కొట్టుకుపోవడం ఖాయం..

పేదలు సంతోషంగా ఉంటే ఓర్వలేదు, పండుటాకుల పింఛన్ల పంపిణీలోనూ రాజకీయాలతో పబ్బంగడుపుకుంటున్న అత్యంత దుర్మార్గుడు చంద్రబాబు అని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. చంద్రబాబు నిజస్వరూపం బయట పడిందని, మళ్లీ చీకటి రోజులు చూడాల్సి వస్తుందని ప్రజలు శాపనార్థాలు పెడుతున్నారన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో మళ్లీ జగన్‌నే సీఎంగా గెలిపించుకుంటామని చెప్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వలంటీర్ల వ్యవస్థపై చంద్రబాబు, కూటమి నాయకులు కక్ష గట్టారని ధ్వజమెత్తారు.

ప్రజా సంక్షేమం..జగనన్నతోనే సాధ్యం

బ్రహ్మసముద్రం : అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఏడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు , ఎంపీపీ చంద్రశేఖర్‌రెడ్డి, వీరశైవ లింగాయత డైరెక్టర్ ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ బసవరాజు, జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్ రెడ్డి, మండల రైతు సంఘం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, కురుబ సంఘం నాయకులు దొణస్వామి, గంగాధరప్ప, రేవన్న, సర్పంచులు పూజ, తలారి గోవిందప్ప, ఎంపీటీసీలు నరసింహ, తిప్పేస్వామి, నాయకులు పాబండ్ల చంద్రశేఖర్ రెడ్డి , పోలేపల్లి లోకేష్, జిన్నామల్లి, హనుమంత రెడ్డి , మండల యూత్ కన్వీనర్ రాము, పిల్లలపల్లి అంజి , తిమ్మారెడ్డి, ఎస్సీ సెల్ నాయకుడు దేవపుత్ర, ఎల్లప్ప, మంజు, మల్లేష్ , ఏసేప్ శంకర్ నాయక్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



తలారి రంగయ్యను గజమాలతో సన్మానిస్తున్న నాయకులు

ప్రజా ప్రభుత్వాన్ని మరోసారి స్వాగతించండి

- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి

బెళుగుప్ప: ప్రజాప్రభుత్వాన్ని మరోసారి స్వాగతించాలని ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డి కోరారు. గురువారం యలగలవంక, యలగలవంక తండా గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. యలగలవంక, యలగలవంక తండాలో సర్పంచ్ శోభాబాయి, కన్వీనర్ రమేష్ నాయక్ తదితరుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డికి స్వాగతం పలికారు. అనంతరం ప్రచార రథం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందన్నారు. ఒక వైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఏపీని అభివృద్ధి చేశారన్నారు. ప్రచార కార్యక్రమంలో ఎంపీపీ పెద్దన్న, రాష్ట్ర నాయకులు త్రిలోక్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మచ్చన్న, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, రమణేపల్లి సర్పంచ్ రమేష్, సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, శివలింగప్ప, యలగలవంక గ్రామ సర్పంచ్ నాగవేణి, నాయకులు మారుతి, నర్సాపురం ఎంపీటీసీ సురేష్, సుదర్శన్‌రెడ్డి, తిమ్మారెడ్డి, లేపాక్షి, తిమ్మరాజు, యలగల వంక తండా గ్రామ నాయకులు చంద్రనాయక్, శంకర్‌నాయక్, బాబు, భాస్కర్, దేవదాస్, చరణ్, వేణుగోపాల్, చందులు పాల్గొన్నారు.



యలగలవంక తండాలో నృత్యం చేస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వకు స్వాగతం పలుకుతున్న గిరిజనులు



కూడేరు: శంభు లింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి

నేడు బిదరకుంతం నుంచి ప్రచారం

కణేకల్లు: బిదరకుంతంలో శుక్రవారం మధ్యాహ్నం 3:30 గంటలకు ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి ప్రచారం ప్రారంభిస్తున్నట్లు మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, కణేకల్లు పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. బిదరకుంతం, మీన్లపల్లి, గరుడచేడు, తుంబిగనూరు, నాగేపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జరగనున్నట్లు వారు తెలిపారు.

శుభకార్యం

బెళుగుప్ప: మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు నారాయణస్వామి కుమారుడి వివాహం బూదిగుమ్మ ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం జరిగింది. ఈవివాహ వేడుకలకు పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర రెడ్డి హజరై నూతన వధూవరులు అశోక్, లక్ష్మిలను ఆశీర్వదించారు. నాయకులు వీరన్న, పెద్దన్న, త్రిలోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా విగ్రహాల ప్రతిష్ట

కూడేరు: మండలంలోని ఇప్పేరులో నూతనంగా నిర్మించిన శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, గౌరీదేవి , నవగ్రహ విగ్రహాల ప్రతిష్ట, బొడ్రాయి (గ్రామ శిల) ప్రతిష్ట కార్యక్రమాలు వేదపండితులు బెల్డోణ్ శ్రీరామనాథ్ శాస్త్రి వేదమంత్రోచ్చారణల నడుమ కనుల పండువగా సాగాయి. ఉరవకొండ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వై. విశ్వేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శంభులింగేశ్వరునికి ప్రత్యేక పూజలు చేయించారు. తర్వాత బెల్డోణ్ శ్రీరామనాథ్ శాస్త్రి ఆశీర్వాదం తీసుకున్నారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నారాయణ రెడ్డి, సర్పంచ్ ఓబులేసు, ఎంపీటీసీ సభ్యుడు రమేష్, వైస్ ఎంపీపీ దేవ, వైఎస్సార్ సీపీ బీసీ సెల్ విభాగం జిల్లా అధ్యక్షుడు సీపీ వీరన్న, పార్టీ మండల అధ్యక్షుడు బైరెడ్డి రామచంద్రారెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, క్రిష్టప్ప, ఎర్రప్ప, ధనుంజయ్య, కేశన్న, బాషా, నీలకంఠరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్టాపన



అలంకరణలో కోట మారెమ్మ, దేవమ్మ అమ్మవారు

ఉరవకొండ: స్థానిక కోటవీధిలో కొలువుదీరిన కోట మారెమ్మ, దేవమ్మ అమ్మవారి ఆలయంలో నూతన విగ్రహాల ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఉదయం గణపతిపూజ, యంత్ర ప్రతిష్ట, కూష్మాండ అలంకరణ, సంపూర్ణ హోమం, పూర్ణాహుతి, మహా మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ కార్యనిర్వాహకులు పాల్తూరుజ్యోతి, కమ్మర విజయమ్మ, పాలేటి సుజాత, ప్రసన్నలక్ష్మి, లక్ష్మి, శ్యామల, పాల్తూరు శంకర్, రామాంజనమ్మ తదితరుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

కనుల పండువగా పల్లకీ ఉత్సవం

వజ్రకరూరు: స్థానిక షిర్డీసాయి ఆలయంలో గురువారం సాయంత్రం పల్లకీ ఉత్సవం కనుల పండువగా జరిగింది. ఉదయం ఆలయంలో స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, తీర్థ ప్రసాదాల వినియోగం, మహామంగళహారతి తదితర కార్యక్రమాలు జరిగాయి. అనంతరం అన్నదానం నిర్వహించారు.

నేడు ద్విచక్రవాహనాల వేలం

రాయదుర్గం: రాయదుర్గం స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో (సెబ్) పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు, కారును శుక్రవారం ఉదయం 11 గంటలకు వేలం ఉంటుందని సెబ్ సీఐ మురళీ మోహన్ తెలిపారు.

నేడు పీఓ, ఏపీఓలకు శిక్షణ

కళ్యాణదుర్గం: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం పీఓ, ఏపీఓలకు జరిగే శిక్షణ ఉంటుందని ఆర్డీఓ రాణీ సుస్మిత తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణకు సంబంధించిన సౌకర్యాలను పరిశీలించారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

కంబదూరు: ఎగువపల్లికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త వడ్డే రామన్న (63) అనారోగ్యంతో మృతి చెందాడు. వైఎస్సార్‌సీపీ నాయకులు తిమ్మరాయుడు, భీమేష్, సర్పంచ్ చెన్నయ్య మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించి. మృతుడి కుటుంబ సభ్యులకు రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు.

సంక్షిప్త సమాచారం

కొటేషన్లకు ఆహ్వానం

వజ్రకరూరు: మండల కేంద్రంలో భక్తుల కొంగు బంగారమైన జనార్దన వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు కొటేషన్లను ఆహ్వానిస్తున్నట్లు ఆలయ ఈఓ అంగదాల కృష్ణయ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆసక్తి ఉన్న వారు ఈనెల10లోపు ఈఓ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

కుందుర్పి: కుందుర్పి–కళ్యాణదుర్గం మార్గంలో ద్విచక్రవాహనం అదుపుతప్పి గోతిలో పడడంతో లింగదీర్లపల్లికి చెందిన హనుమంతరాయుడు తీవ్రంగా గాయపడ్డాడు. గురువారం సాయంత్రం హనుమంతరాయుడు కుందుర్పి నుంచి ద్విచక్ర వాహనంపై సొంతూరుకు వెళ్తుండగా ఫిట్స్ వచ్చాయి. దీంతో ద్విచక్ర వాహనం నుంచి కిందపడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన వైద్యం కోసం స్థానికులు 108 వాహనంలో బాధితుడిని కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పెన్నహోబిళంలో హైమాస్ లైట్లు

ఉరవకొండ: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం లక్ష్మి నృసింహస్వామి ఆలయంలో తూర్పు, ఉత్తర ముఖ ద్వారాల వైపు హైమాస్ లైట్లు గురువారం ఏర్పాటు చేశారు. అనంతపురానికి చెందిన కెనారా బ్యాంకు మేనేజర్ వెంకట్‌రెడ్డి సహకారంతో రూ.1.71 లక్షల విలువ చేసే లైట్లు ఏర్పాటు చేశారు. ఆలయ ఈఓ విజయ్‌కుమార్ మాట్లాడుతూ మరో మూడు హైమాస్ లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు ఈఓ తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్

రాయదుర్గం రూరల్: గుమ్మగట్ట మండలం భూపసముద్రం నుంచి ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు అర్బన్ సీఐ శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఈ వాహనాలను అనంతపురం గనులు , భూగర్భ జలవనరుల శాఖ ఏడీకి అప్పగించినట్లు ఆయన తెలిపారు.

యర్రగుంటలో ఇఫ్తార్ విందు

కణేకల్లు: మండలంలోని యర్రగుంటలో మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, నాయకులు కెనిగుంట రామిరెడ్డి, బి.బసవరాజులు ముస్లిం సోదరులకు గురువారం రాత్రి ఇఫ్తార్ విందు ఇచ్చారు. జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి హాజరయ్యారు.

కాలవ ప్రోద్బలంతోనే దళితులపై దౌర్జన్యాలు

రాయదుర్గం: రాయదుర్గం టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు ప్రోద్బలంతోనే దళితులపై దౌర్జన్యాలు చేస్తుంటే.. కొందరు స్వార్థం కోసం వారికి మద్దతు పలకడం సరికాదని వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి బీటీపీ గోవిందు, మాజీ జెడ్పీటీసీ గోవిందప్ప అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు నివాసం వద్ద ఉడేగోళ్ల సర్పంచ్ ఉలిగప్ప, కౌన్సిలర్ పెద్ద వన్నూరప్ప, దళిత నాయకులు బేలోడు రామాంజనేయులు, గుమ్మఘట్ట కేఎం రాజు, వీరాపురం అశోక్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఇండేన్ గ్యాస్ మేనేజర్ కృష్ణ సుమారు 190 దళిత కుటుంబాలతో చేరినట్టు జరుగుతున్న దుష్ప్రచారం అవాస్తవమని ఖండించారు. టీడీపీకి చెందిన కొందర్ని వెంట తీసుకెళ్లి వారికే టీడీపీ కండువాలు వేయించారే తప్పా వైఎస్సార్‌సీపీ నుంచి ఏ ఒక్కరూ ఆపార్టీలో చేరలేదన్నారు. టీడీపీ అభ్యర్థి కాలవ శ్రీనివాసులు మద్దతుతోనే రాయదుర్గం నియోజకవర్గంలో దళితులపై అరాచకాలు, దాడులు పెరిగిపోయాయన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందు, నాయకులు

సీఎం జగన్‌తోనే దళితులకు మేలు..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే దళితులకు మేలు జరిగిందని వారు అన్నారు. మందకృష్ణ మాదిగ తన స్వార్థం కోసం టీడీపీతో అంటకాగుతూ దళిత ఓట్లు చీల్చేలా కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. మందకృష్ణ ఏపీ రాజకీయాల్లో తలదూర్చడం సరికాదన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఏనాడైనా సుప్రీంకోర్టులో అఫడవిట్ దాఖలు చేశావా..? అంటూ నిలదీశారు. రాష్ట్రంలోని ఎమ్మార్పీఎస్ సంఘాల్లోని ఆర్‌జే ప్రకాష్, బ్రహ్మయ్య, వెంకటేశ్వరావ్ నాయకత్వాలన్నీ మందకృష్ణ విధానాలను వ్యతిరేకించాయన్నారు. సీఎం జగనన్న వెంటే దళితులు, దళిత క్రిష్టియన్లు నడుస్తామన్నారు. కార్యక్రమంలో ఎక్స్ మెంబర్ రాజప్ప, బీటీపీ హనుమంతు, వన్నూర్‌స్వామి, ఏకాంత, కొలిమి ఆనంద్ పాల్గొన్నారు.

'వడ్డెర్లు ఎవరూ టీడీపీలో చేరలేదు'

గుమ్మఘట్ట: మండలంలోని పూలకుంట, గోనబావి, బీటీడ్యాం, జె.వెంకటంపల్లి గ్రామాలకు చెందిన వడ్డెర్లు ఎవరూ టీడీపీలో చేరలేదని గోనబావి ఎంపీటీసీ గోవింద తెలియజేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాయదుర్గంలో టీడీపీ నాయకులు వడ్డెర్ల ఆత్మీయ సమ్మేళనం పేరుతో బైక్ ర్యాలీ నిర్వహించి, వైఎస్సార్‌సీపీకి చెందిన అనేక కుటుంబాలు టీడీపీలో చేరినట్లుగా దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. టీడీపీ కార్యకర్తలకే పార్టీ కండువాలు వేసి, వైఎస్సార్‌సీపీ నుంచి చేరారని అవాస్తవాలు చెప్పడం సరికాదన్నారు. వందల కుటుంబాలు వైఎస్సార్‌సీపీని వీడి టీడీపీలో చేరారని నిరూపిస్తే తాను ఎంపీటీసీ పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. ప్రస్తుత పరిస్థితుల్లో టీడీపీని జనం నమ్మే పరిస్థితిలేదన్నారు.

వలంటీర్ల మూకుమ్మడి రాజీనామా

కూడేరు: మండలంలోని ఉదిరిపికొండకు చెందిన వలంటీర్లు కుమ్మర ఎర్రిస్వామి, కుమ్మర అశోక్, బోయ అనీల్ కుమార్, బోయ సురేష్, బోయ ఎర్రిస్వామి, అన్వర్ బాషా రాజీనామా చేశారు. ఎంపీడీఓ ముస్తఫా కమల్ బాషాను కలిసి రాజీనామా పత్రాలు అందించారు.

బొమ్మనహాళ్: గోనేహాళ్ గ్రామ పంచాయతీ వలంటీర్లు పి.రామకృష్ణ, ప్రకాష్, నగేష్, గంగాధర, అనురాధ, సౌమ్య, ఉమాదేవి, వన్నూరుస్వామి, తిప్పేస్వామి, కెంచన్న, సురేష్, భాస్కర్, గంగాధర గురువారం రాజీనామా చేశారు.

ఉరవకొండలో 21 మంది..

ఉరవకొండ: పట్టణంలోని 4వ సచివాలయ పరిధిలో 10 మంది, 5వ సచివాలయ పరిధిలో 21 మంది వలంటీర్లు గురువారం రాజీనామా చేశారు. రాజీనామాలను ఎంపీడీఓ అమృతరాజ్‌కు అందించారు.


చాబాలలో 13 మంది..

వజ్రకరూరు: చాబాల గ్రామానికి చెందిన 13 మంది గ్రామ వలంటీర్లు మూకుమ్మడిగా గురువారం రాజీనామా చేశారు. వలంటీర్లు చంద్రమోహన్, రామాంజనే యులు,మహేశ్వరి, లక్ష్మి, విమల, రామరాజు, అరుణ, సురేఖ, రామలింగ, రమేష్, మౌ నిక, లీలావతి, నాగరాజు ఎంపీడీఓ విజయలలితను కలిసి రాజీనామా చేశారు.

పీసీప్యాపిలిలో ఇద్దరు..

వజ్రకరూరు: మండలంలోని పీసీ ప్యాపిలి గ్రామానికి చెందిన వలంటీర్లు కేసీ ఓబుళేసు, ఎం.లలితమ్మ రాజీనామా చేశారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ విజయలలితను కలిసి రాజీనామా పత్రాలు అందించారు.

గ్రామాల్లో విస్తృత ప్రచారం



సింగానహళ్లిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

బొమ్మనహాళ్: మండలంలోని సింగానహళ్లి, ఉప్పరహాళ్, ఎల్‌బీ నగర్, గౌనూరు గ్రామాల్లో మెట్టు విశ్వనాథరెడ్డి ఆధ్వర్యంలో గురువారం ప్రచారం చేశారు. మెట్టు విశ్వనాథ్‌రెడ్డి మాట్లాడుతూ వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులకు పింఛన్లు ఆలస్యం కావడానికి చంద్రబాబు కారణమన్నారు. ప్రభుత్వానికి వస్తున్న మంచి పేరును చూసి ఓర్వలేక సజావుగా సాగుతున్న పింఛన్ల పంపిణీకి అడ్డంకులు సృష్టించారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రామాంజనేయులు, నాయకులు ఈశ్వరరెడ్డి , ఎంసీహెచ్ రాజ్‌కుమార్, చంద్రశేఖర్‌రెడ్డి, లోకేష్, వెంకటాక్షిపతిరెడ్డి, పయ్యావుల సత్యన్న, పరమేశ్వర, కందేపల్లి రమేష్, కృష్ణ, ఆంజనేయులు, యోగేశ్వరరెడ్డి, దేవన్న, వెంకటేశులు, వెంకట్‌రెడ్డి, సురేష్ స్వామి, తిప్పేస్వామి, జయరామ్‌రెడ్డి, వీరన్నగౌడ్, రామకృష్ణ, వన్నూరుస్వామి, చిదానంద, కర్రిబసప్ప, మల్లికార్జున పాల్గొన్నారు.